# సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య
- టిడ్కో ఇళ్ల వద్ద జోరుగా ప్రచారం
- హారతులతో స్వాగతం పలికిన మహిళలు



రేవేంద్రపాడులో ఎమ్మెల్యే అభ్యర్థి లావణ్య ప్రచారంలో అభిమానులు

**మంగళగిరి:** సీఎం జగనన్నతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వంలో కొనసాగుతున్న పథకాలు మళ్లీ కొనసాగాలంటే సీఎంగా జగనన్నను చేసుకోవాలని మంగళగిరి వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య కోరారు. శనివారం పట్టణంలో ఆటోనగర్‌లో గల వైఎస్సార్‌ జగనన్న కాలనీ(టిడ్కో) నివాసాల వద్ద మురుగుడు లావణ్య ప్రచారం జోరుగా కొనసాగింది. మహిళలు హారతులు పట్టి లావణ్యకు ఘనస్వాగతం పలికారు. లావణ్యతో పాటు స్థానిక నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. ఓటర్లను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి లావణ్యతో పాటు ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్యను గెలిపించి జగనన్నను సీఎంగా చేసుకోవాలని కోరారు. లావణ్య మాట్లాడుతూ వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ చేనేత సామాజిక వర్గానికి రెండు సీట్లు కేటాయించగా టీడీపీ ఒక్క సీటు కూడా కేటాయించలేదని అన్నారు. రాష్ట్రంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే రావాలంటే రానున్న ఎన్నికలలో వైఎస్సార్‌ సీపీకి ఓటు వేసి జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలన్నారు. వార్డులలో స్థానిక నాయకులు ప్రచారం నిర్వహించి వైఎస్సార్‌ సీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు సంకె సునీత, మల్లవరపు సుధారాణి, నాయకులు కాంద్రు శివనాగేంద్రరావు, కొల్లి వాసు, నృసీముల్లా, అష్ఫఖాన్‌(అశోక్‌) స్థానిక నాయకులు వెనిగళ్ల నాగేశ్వరరావు, ఇంధనల జోగేశ్వరరావు, గుంటి రాజ్యలక్ష్మి, కొల్లి కోటేశ్వరరావు, జ్యోతుల శ్రీనివాస్‌, ఆరంజ్‌ అంజి, సుభాని, కరిముల్లా అన్వర్‌, గోలి సాంబయ్య, సాలి ప్రశాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

**తాడేపల్లిరూరల్‌ :** రేవేంద్రపాడులో బకింగ్‌హామ్‌ కెనాల్‌పై పాత బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపడతామని మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య హామీ ఇచ్చారు. దీని నిర్మాణంతో రేవేంద్రపాడు ప్రజలతో పాటు దుగ్గిరాల, తెనాలి నియోజకవర్గ ప్రజలు, రైతులు, ప్రయాణికుల అవసరాలను తీరుస్తామని అన్నారు. శనివారం దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఆప్కో మాజీ చైర్మన్‌ గంజి చిరంజీవి, ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, సర్పంచ్‌ పలుకూరి మేరమ్మ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. లావణ్య రాకను పురస్కరించుకుని మహిళలు అడుగడుగునా హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. మార్గ మధ్యంలో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దేవాలయాల్లో పూజల్లో పాల్గొన్నారు. లావణ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రేవేంద్రపాడులో ఇప్పటికే ఇళ్లులేని అక్కాచెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలు కేటాయించి నిర్మాణ పనులు కూడా చేస్తున్నామన్నారు. పశువుల ఆసుపత్రి మరమ్మతులు నిర్వహించడంతో పాటు మురుగు నీరు పరిష్కారానికి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి దృష్టి సారించి పక్కా డ్రైన్లు ఏర్పాటు చేశారన్నారు. దుగ్గిరాల మండలంతో పాటు రేవేంద్రపాడులో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించారని అన్నారు. రైతులు గతంలో ఎరువుల కోసం, నాణ్యమైన విత్తనాల కోసం ఎక్కడెక్కడికో పరుగులు తీయాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు ఆ సమస్య లేకుండా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి సేవలను అందిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌ యార్డ్‌ చైర్మన్‌ షేక్‌ బాషా, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేశ్వరపు రజనీకాంత్‌, మోరంపూడి సర్పంచ్‌ ఇత్తడి రమేష్‌, ఎంపిటీసీ కొండూరు సుమన్‌, మైనార్టీ సెల్‌ నాయకులు సుభాని, జేసీఎస్‌ కన్వీనర్‌ రవీంద్ర, పలుకూరి శామ్యేలు, వెంకట సుబ్బయ్య, మాజీ సర్పంచ్‌ శ్రీనివాసరావు, శిఖా సుబ్బారావు, సునీల్‌, కొప్పుల జాకోబ్‌, వైఎస్సార్‌ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



టిడ్కో కాలనీలో ప్రజలకు అభివాదం చేస్తున్న లావణ్య


## అనంతవరంలో టీడీపీ నాయకుడి అరెస్టు

**అనంతవరం(తాడికొండ):** ఎన్నికల వేళ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తుండగా టీడీపీ నాయకుడిని పోలీసులు రెడ్‌ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేసిన ఘటన తుళ్ళూరు మండలం అనంతవరం గ్రామంలో చోటు చేసుకుంది. తుళ్ళూరు మండలం అనంతవరం గ్రామంలోని టీడీపీ నాయకుడు పోలు శ్రీ హరి ఎస్సీ కాలనీలో ఓటర్లకు డబ్బు పంపిణీ చేస్తుండగా ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు రెడ్‌ హ్యాండెడ్‌గా పట్టుకొని ఠాణాకు తరలించారు. నగదు సీజ్‌ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ షేక్‌ సుభానీ తెలిపారు.

## దళిత యువకుడిపై టీడీపీ నాయకుల దాడి

- వడ్డమాను ఎస్సీ కాలనీలో ఘటన
- ఐదుగురిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు

**తాడికొండ:** తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో దళిత యువకుడిపై అగ్రవర్ణాలకు చెందిన ఐదుగురు టీడీపీ నాయకులు దాడిచేసి గాయపరిచిన ఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వడ్డమాను గ్రామంలో ర్యాలీ చేసిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌ సీపీకి అనుకూలంగా ఉంటున్నాడని దళిత యువకుడు కారంశెట్టి వెంకట్రావును టార్గెట్‌ చేశారు. నేరుగా ఎస్సీ కాలనీలోకి బైకులతో వెళ్లి, ఇంటిలో ఉన్న వెంకట్రావును పిలిచి వైఎస్సార్‌ సీపీకి ఓటు వేస్తే నీ తలనరికి సైలెన్సర్‌కు కట్టుకొని వెళతాం అంటూ బెదిరింపులకు గురిచేసి దాడికి పాల్పడ్డారు. స్థానికులు అప్రమత్తమై పట్టుకునే ప్రయత్నం చేయడంతో పారిపోయారు. దీంతో తనకు ప్రాణహాని ఉందని గ్రహించిన వెంకట్రావు తుళ్లూరు పోలీస్‌ స్టేషన్‌కు చేరుకొని తనపై దాడి చేయడంతో పాటు, కులం పేరుతో దూషించిన గోళ్ల గోపీనాథ్‌రెడ్డి, చిలుకూరి జగదీష్‌రెడ్డి, ఉయ్యూరు రాజశేఖర్‌రెడ్డి, చల్లా వెంకట నరసింహా రెడ్డి, చల్లా మన్మథరెడ్డిలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.




## క్లుప్తంగా

### ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**మంగళగిరి:** సోమవారం నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్‌ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు సమకూర్చుతున్నారు. ఇప్పటికే క్యూలైన్లు, ఎండకు ఇబ్బంది లేకుండా టెంట్లు వేశారు. తాగునీరు, ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఓటర్లు తమ ఓటును వినియోగించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు సమకూర్చుతున్నారు.

### పోలింగ్‌ కేంద్రాల్లో వెబ్‌ కెమెరాల ఏర్పాటు



**ఫిరంగిపురం:** మండలంలోని 17 గ్రామాల్లోని 32 ప్రాంతాల్లో ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్‌ ఆదేశాల మేరకు వెబ్‌ కెమెరాలను సంబంధిత సిబ్బంది శనివారం ఏర్పాటు చేశారు. ఫిరంగిపురంలోని 7 బూత్‌లు, అమీనాబాద్‌, వేములూరిపాడు పరిధిలో 6, హౌస్‌గణేష్‌లో 1, 113.తాళ్లూరులో 2, శిరంగిపాలెంలో 1, నుదురుపాడులో 3, వేమవరంలో 1, పొనుగుపాడులో 4, గుండాలపాడులో 1, మేరికపూడిలో 2, యర్రగుంట్లపాడులో 2, తక్కెళ్లపాడులో 1, బేతపూడిలో 1 వెబ్‌ కెమేరా ఏర్పాటు చేసినట్లు సిబ్బంది తెలిపారు. దీని ద్వారా ఎన్నికల సమయంలో పూర్తి స్థాయిలో సమాచారం అందుతుందన్నారు.

## ముస్లిం రిజర్వేషన్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర

- ఆ పార్టీతో అంటకాగుతున్న కూటమికి బుద్ధి చెబుతాం
- వైఎస్సార్‌ సీపీ మైనార్టీ సెల్‌ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్‌ సుభాని



సమావేశంలో మాట్లాడుతున్న షేక్‌ సుభాని

**తాడేపల్లిరూరల్‌ :** ముస్లిం రిజర్వేషన్లు మత ప్రాతిపదికన కల్పించిన రిజర్వేషన్లు కావని వైఎస్సార్‌ సీపీ మైనార్టీ సెల్‌ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్‌ సుభాని అన్నారు. శనివారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతపరమైన రిజర్వేషన్ల ముసుగులో ముస్లింలకు ప్రభుత్వం ఇస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్లు తొలగించేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోందన్నారు. అందుకే ఎన్నికల్లో ఆ పార్టీతో జతకట్టిన కూటమిని ఓడించి వైఎస్సార్‌ సీపీకే మద్దతు ఇస్తే రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగుతాయన్నారు. వాస్తవానికి ముస్లిం రిజర్వేషన్లు మత పరమైనవి కాదన్నారు. వెనుకబాటు తనం ప్రాతిపదికన సామాజికంగా వెనుకబడిన ముస్లింలను గుర్తించి 2004లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్‌ వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డి రిజర్వేషన్లు ఇచ్చినట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమాభివృద్ధిని అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి ముస్లింలు అంతా మద్దతివ్వాలన్నారు. ఈ సమావేశంలో మైనార్టీ నేతలు షేక్‌ రషీద్‌ సాహెబ్‌, పఠాన్‌ మస్తాన్‌ సాహెబ్‌ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం

**ఫిరంగిపురం:** ఎన్నికల నేపథ్యంలో కొద్ది రోజులుగా ఏకధాటిగా నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రంతో తెరపడింది. ఇప్పటివరకు మైకులలో హోరెత్తిన నినాదాలు ఇకనుంచి మూగబోనున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి మేకతోటి సుచరిత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ కరపత్రాలు అందజేశారు. ప్రచారాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

## ఘనంగా జాతీయ సాంకేతిక దినోత్సవం



**మోతడక(తాడికొండ):** తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్‌ కళాశాలలో శనివారం జాతీయ సాంకేతిక దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ కె.నాగ శ్రీనివాసరావు తెలిపారు. మే 11, 1999 నుంచి ప్రారంభమైన జాతీయ సాంకేతిక దినోత్సవంలో భాగంగా వివిధ రంగాలలో జరిగిన సాంకేతిక అభివృద్ధి, దేశాభివృద్ధిలో తోడ్పాటు నందించిన శాస్త్రవేత్తలు, ఇంజినీర్లను స్మరించుకొని ప్రతి ఏటా ఈ ఉత్సవాలను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్‌ డీన్‌ డాక్టర్‌ పి ఫణికుమార్‌, ఐఐసీ సమన్వయకర్త ఎస్‌ శాంతిప్రియ, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.